# శ్రీ కల్యాణ వేంకన్న పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ







చంద్రగిరి :ఎల్లో సింగం
చంద్రగిరి మండలంశ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం నుంచి 19వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు గురువారం సాయంత్రం 6 గంటలకు శాస్త్రోక్తంగా పుణ్యహవాచనం, మృత్సంగ్రహణం,సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణనిర్వహించారు. అంతకుముందు ఉదయం ఆచార్య ఋత్వికరణం చేపట్టారు.పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు.యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి.వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో వేదపఠనం, ఆలయశుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే పరిటాల సునీత

### ప్రధాని, సీఎం ప్రసంగాలు స్ఫూర్తి నింపాయన్న ఎమ్మెల్యే



అనంతపురం, :ఎల్లో సింగం
ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కర్నూలు జిల్లాలోని నన్నూర్ టోల్ ప్లాజా వద్ద జరిగిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ బహిరంగ సభకు తోటి ఎమ్మెల్యేలతో కలిసి హాజరయ్యారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాల అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పూర్తిగా సహకారం అందిస్తోందన్నారు. దేశం కోసం ప్రధాన మంత్రి మోదీ, రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ఈ ప్రాంతానికి సాయం చేయాలని ఎమ్మెల్యే సునీత కోరుకున్నారు..

# ఇద్దరు రెవెన్యూ అధికారులపై చర్యలు...

## జీవోలు జారీ చేసిన ప్రభుత్వం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–
ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన రెవిన్యూ అధికారులు, అక్రమాకులకు వాటిని పప్పు బెల్లాల్లో పంచి పెట్టినట్లు అభియోగాలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్లో ఇద్దరు పై చర్యలు తీసుకున్న ప్రభుత్వం,. మరో ఇద్దరిపై ఉపసంహరించుకుంది. ఈ మేరకు గురువారం నాలుగు జీవోలు జారీ చేసింది. నాలుగేళ్ల క్రితం జేసీగా పనిచేసిన కిషోర్ ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల 200 ఎకరాలకు పైగా అక్రమార్కులకు కట్టబెట్టారన్నది అభియోగం. దీనిపై అప్పట్లో వైసీపీ ప్రభుత్వం సీనియర్ ఐఏస్ఐ అధికారి ఎ. బాబును విచారణ అధికారిగా నియమించగా అక్రమాలు జరిగాయని ప్రభుత్వానికి ఆయన నివేదించారు.ఈ అక్రమాల్లో అప్పటి విజయనగరం ఆర్డీవో భవానీ శంకర్, తహసీల్దార్ లు నీలకంఠరావు, సురేష్, రమణమ్మల పాత్రపై విచారణకు కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణా ధికారిగా ప్రస్తుత జేసీ సేధుమాదవ్ ను నియమించింది. జేసీ సేధుమాదవ్ సమర్పించిన నివేదిక ఆధారంగా అప్పటి ఆర్డీవో భవానీ శంకర్ (ప్రస్తుతం విశాఖ డీఆర్వో), అప్పటి జామి తహ సీల్దార్ నీలకంఠారావు (సాలూరు) పై చర్యలను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం ఎం రమణమ్మ, పార్వతీపురం తహసీల్దార్ గా పనిచేస్తున్న సురేష్ క రెండు వార్షిక ఇంక్రిమెంట్లు ను కోత విధించేలా చర్యలు తీసుకుంది...



కర్నూల్ జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని ఎంజెపి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ .హాస్టల్‌కు వెళ్లి, విద్యార్థినులతో కలిసి హాస్టల్‌లో అధ్యాపకులు భోదిస్తున్న తీరును గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో భోజనం ఎలా ఉంది, హాస్టల్లో మీకు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుసుకురావలని తెలిపారు... స్టోర్ రూమ్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రతగా ఉంచాలని స్టోర్ లో ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు., హాస్టల్ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించిన మంత్రి సవిత గారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# బాలికల బంగారు భవితకు బాసటగా నిలుద్దాం

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఎల్లో సింగం
బాలికలకు సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు అందించడంతో పాటు వారు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు సమష్టిగా కృషిచేద్దామని, వారి బంగారు భవితకు బాసటగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించగా వీటిలో విజేతలుగా నిలిచిన వారికి గురువారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పతకాలు, బహుమతులు ప్రదానం చేశారు. బాలికలకు శుభాకాంక్షలు తెలియజేసి.. బాగా చదువుకొని కెరీర్‌లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించగా వీటిలో విజేతలుగా నిలిచిన వారికి గురువారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పతకాలు, బహుమతులు ప్రదానం చేశారు. బాలికలకు శుభాకాంక్షలు తెలియజేసి.. బాగా చదువుకొని కెరీర్‌లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి బాలికకు సమానత్వం, సరైన అవకాశాలు కల్పించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళామణులను ఉదాహరిస్తూ ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని బాలికలకు సూచించారు. అదేవిధంగా వివక్ష, బాల్య వివాహాలు, హింస వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.ప్రతి బాలికకు సమానత్వం, సరైన అవకాశాలు కల్పించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళామణులను ఉదాహరిస్తూ ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని బాలికలకు సూచించారు. అదేవిధంగా వివక్ష, బాల్య వివాహాలు, హింస వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. సిబ్బంది కలిసికట్టుగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రజనీ కుమారి, డా. జె.ఇందుమతి, డాక్టర్ మాధవి, గైడ్ టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# LPG బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటుతో గ్యాస్ సేవలు వేగవంతంగా

## ప్రజలకు మరింతగా చేరువ కానున్నాయి

**-చిత్తూరు జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**

**-అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ కూటమి లక్ష్యం**

**-రాష్ట్ర ప్రగతే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం**

**-చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**-పూతలపట్టు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ , ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్**

**-చిత్తూరు పార్లమెంట్ పరిధిలో LPG బ్లాస్టింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

చిత్తూరు ( పూతలపట్టు) ఎల్లో సింగం

చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎల్పిజి గ్యాస్ సేవలను వేగవంతం చేయడంతో పాటు గ్యాస్ సిలిండర్లను సకాలంలో ప్రజలకు చేరువ చేసేందుకు చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలంలో 200 కోట్లతో ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అదే సమయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహాయసహకారాలు అందిస్తుండగా, రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో 200కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంట్ ను కర్నూలు నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోడీ.., గవర్నర్ అబ్దుల్ నజీర్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో కలిసి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అదేవిధంగా పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో నూతనంగా ఏర్పాటుచేసిన %ూా+% బాట్లింగ్ ప్లాంట్ కూడా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ ,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



పియూష్ మిట్టల్ .. ఫిజికల్ గా ప్రారంభించారు. అంతేకాకుండా ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్ పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఉన్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వంతీసుకొచ్చిన బాట్లింగ్ ప్లాంట్ సేవలను ప్రజలకు చేరువచేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నెరవేర్చాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళప్రసాదరావు ప్లాంట్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడారు. 200 కోట్ల రూపాయలతో విలువైన అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో నాలుగు జిల్లాలు, తమిళనాడులో రెండు జిల్లాలు మరియు కర్ణాటకలో ఒక జిల్లాతో విస్తరించి ఉందని ఎంపీ తెలియజేశారు. 80 మంది పంపిణీ దారులు కలిగి ఉన్న ఈ ప్లాంట్..,7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలు అందించగలరని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ రామారావు ,చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, సీనియర్ ఇండియన్ ఆయిల్ అధికారులు, ఎల్పీజీ పంపిణీదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 2 కోట్లు విలువైన పనులకు శంకుస్థాపన

## శంకుస్థాపన చేసిన శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ

తిరుపతి జిల్లా ఎల్లో సింగం

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ అక్టోబర్ 16 సూళ్లూరుపేట పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి,లోనిఓరోడ్లు భవనాల శాఖ భవనం ఎదురుగా జి ఎన్ టి రోడ్ నందు 2 కోట్లు విలువైన డ్రైనేజ్ మరియు రోడ్ల అభివృద్ధి పనులకు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ శ్రీమతి నెలవల విజయ శ్రీ శంకుస్థాపన చేయడం జరిగినది. సూళ్లూరుపేట మున్సిపాలిటీ లోని సుమారు ఏడు దగ్గర్ల రోడ్లు మరియు మురికి కాల్వలు పనుల నిమితం ఈ రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగినది అని కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తెలియజేయడం జరిగినది. శంకుస్థాపన లో శిలాఫలకం వేయడం జరిగినది. కార్యక్రమం లో సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్



లాయర్ సుధాకర్ రెడ్డి శ్రీధర్ పళ్ళని మాధవ సురేష్ నాయుడు తదితరులు కూటమి నాయకులు హాజరు కావడం జరిగిందది.

# జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

రాజాం ఎల్లో సింగం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సైన్స్ సెమినార్ పోటీల్లో భాగంగా గురువారం మండల స్థాయిలో సైన్స్ సెమినార్ పోటీలను వంగరజిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ పోటీల్లో వంగర,అరసాడ,కొప్పర, సంగాం, కేజీబీవీ, మద్దువలస. అంబేద్కర్ గురుకులం పాఠశాలల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు." క్వాంటం యుగం ప్రారంభం- అవకాశాలు మరియు సవాళ్లు" అనే అంశంపై జరిగిన ఈ సెమినార్లో అరసాడ హైస్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థి లచ్చుబుక్త. జయ చరణ్ నాయుడు ప్రథమ స్థానం పొందగా, వంగర హైస్కూల్ కు చెందిన మొగిలి భార్గవి ద్వితీయ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులు శుక్రవారం విజయనగరం మహారాజ సంస్కృతిక హైస్కూల్లో ఉదయం 9 గంటలకు జరగబోవు జిల్లా స్థాయి సెమినార్ పోటీల్లో పాల్గొనాలని మండల విద్యాశాఖ అధికారి 2. ఎం కూర్మినాయుడు తెలిపారు. అలాగే జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 18న రాష్ట్ర స్థాయి సెమినార్ లో పాల్గొంటారని కూర్మి నాయుడు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యార్థుల చిన్ననాటి నుంచే పోటీ తత్వాలను అలవాటు చేసుకోవాలని అయన అన్నారు. దేశంలో టెక్నాలజీ పెంపొందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వాంటం యుగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేశంలో





ప్రవేశపెట్టారని ఈ దిశగా విద్యార్థుల యువత ఉన్నత శిఖరాలను కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంబోతుల రమణ, డబ్బాడ.సత్తిబాబు, టి.రవి, అసిరీనాయుడు, మహేష్, కమల, పలువురు ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతిలో వివిధ సమస్యలపైన కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన కోడూరు బాలసుబ్రమణ్యం



తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సమస్యల పైన ఈరోజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా కోడూరు బాలసుబ్రమణ్యం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాయల్ నగర్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ లో CC రోడ్లు మరియు డ్రైనేజ్ విస్తరణ చేపట్టాలని ఎల్లలవేళల ఆ ప్రాంతంలో డ్రైనేజ్ వాటర్ ఫ్లో అవడం వల్ల ఆ ప్రాంతంలో ఉండే ప్రజలు,విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వెంటనే ఈ సమస్య పైన చర్యలు తీసుకుని వాటిని విస్తరించాలని తెలియచేశారు, రాష్ట్రాల్లో విజయవాడ మరియు నెల్లూరు లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈట్ స్ట్రీట్ తిరుపతి పట్టణంలో కూడా చేపట్టాలని, ఇది కార్యరూపం రాష్ట్రాల్లో విజయవాడ మరియు నెల్లూరు లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈట్ స్ట్రీట్ తిరుపతి పట్టణంలో కూడా చేపట్టాలని, ఇది కార్యరూపంజరిగితే రోడ్ సైడ్ ఉంటే టిఫిన్ షాప్స్ మరియు ఫుడ్ షాప్స్ ఒకే చోటుకు చేరడం పర్యాటకంగా అభివృద్ధి జరుగుతుంది అని, దీని వల్ల ట్రాఫిక్ సమస్య కూడా తక్కువ అవుతుందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కోర్లగుంట ప్రాతంలో వర్షపు నీరు వల్ల కొన్ని రహదారులు నీటిమయం అవుతున్నాయని వాటి వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కమిషనర్ మౌర్య వెంటనే ఈ సమస్యల పైన తగువిధంగా పరిష్కారం చూపుతామని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డా కోడూరు బాలసుబ్రమణ్యం వెంట తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, ప్రమోద్ తదితరులు కమిషనర్ ని కలిసారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ తో.. జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోంది

- దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు ఒక వరం.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సభలో పాల్గొన్న దగ్గుపాటి
-గూగుల్ ఏఐ డేటా సెంటర్ దేశంలోనే ఒక ఐకాన్ గా ఉంటుదన్న దగ్గుపాటి





కర్నూలు ఎల్లో సింగం

డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో జెట్ స్పీడ్తోఅభివృద్ధిజరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. భారత దేశానికి ప్రధాన మంత్రి మోదీ, ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక వరం లాంటివారన్నారు. వారు ప్రతి నిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకులన్నారు. అలాంటి ఇద్దరు గొప్ప నాయకులతో కలిసి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కృషితో గూగూల్ ఏఐ డేటా సెంటర్ ను విశాఖకు తీసుకొస్తున్నారన్నారు. ఈ సంస్థ రాకతో ఏపీకి ప్రపంచ పటంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందుకూరుపేట గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు రంపచోడవరం

## ఆధ్వర్యంలో సీమంతాలు కార్యక్రమం






దేవి పట్నం ఎల్లో సింగం (ప్రతినిధి):

అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట స్థానిక స్త్రీ శక్తి భవన కార్యాలయం నందు రంపచోడవరం ఐసిడిఎస్ సిడిపిఓ కే ఉమా, మండల ఎంపీడీవో ఎస్ సాల్మన్ రాజ్, టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, వైద్య అధికారిని కె.చైతన్య ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం కార్యక్రమం చేపట్టడం జరిగినది కార్యక్రమం ఉద్దేశించి సిడిపిఓ కే ఉమా మాట్లాడుతూ 8వ రాష్ట్ర పోషణ మహోత్సవం సందర్భంగా మండల స్థాయిలో చివరి రోజు హెడ్ క్వార్టర్ ఇందుకూరుపేట గ్రామంలో గర్భిణీలకు సీమంత కార్యక్రమం చేపట్టడం జరిగిందని ముఖ్యంగా ప్రతి కుటుంబం తాము తీసుకునే ఆహార పదార్థాల్లో నూనె, పంచదార వీలైనంత తక్కువ మోతాదు స్థాయిలో తీసుకోవడం మంచిదని ఈ రెండు వస్తువులు తగ్గించి తీసుకోవడం వల్ల ప్రతి కుటుంబం ఆరోగ్యపరంగా ఉంటుందని అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే ప్రతి వస్తువు తప్పనిసరిగా గర్భిణీలు తీసుకొని ఆరోగ్యంగా బలంగా ఉండవలెనని ప్రభుత్వం వారు సరఫరా చేసే ప్రతి వస్తువు వినియోగించుకోవడం వల్ల కడుపులో పుట్టే బిడ్డ బలంగా ఆరోగ్యంగా పుడతారని తెలిపారు అనంతరం మండల అధ్యక్షులు గోల చంటిబాబు మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు నడిపే బాధ్యత ఒక స్త్రీకి మాత్రమే ఉందని అలాంట స్త్రీని కుటుంబంలో చక్కగా చూసుకునే బాధ్యత ప్రతి భర్త పై ఉంటుందని ఇంటికి అందం ఇల్లాలు అని మండల స్థాయిలో ఇక్కడ సీమంతాలు జరుపుకోవడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు ఇందుకూరుపేట వైద్యాధికారిని ఎన్ చైతన్య మాట్లాడుతూ తల్లి గర్భం దాల్చినప్పుడు నుంచి పుష్టిగా తిన్నప్పుడే బిడ్డ ఆరోగ్యంగా బలంగా పుడతాడని బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలంటే తల్లికి రక్తం ఎక్కువ అవసరమని అందువలన ముందు నుంచే గర్భవతిగా ఉన్నప్పుడు బలమైన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కె. అమ్మాజీ, వై రామలక్ష్మి, పి వెంకటలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది హెచ్ వి వసంత, ఎం జోగమ్మ, ఏఎన్ఎం మంజుల మంగ ఇతర ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు,, గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు.

# ముక్కావారిపల్లెలో సిమెంట్ రోడ్ భూమిపూజ





చిట్వేల్ అక్టోబర్ 16 (ఎల్లో సింగం ప్రతినిధి)

ఓబులవారిపల్లె మండలంలోని ముక్కావారిపల్లి గ్రామంలో సిమెంట్రోడ్ భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు వారి కుమారుడు ముక్కా విశాల్ రెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని శుభప్రదంగా ప్రారంభించారు.గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఈ సిమెంట్ రోడ్ నిర్మాణం చేపట్టడం పట్ల ముక్కా వరలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల తన కృతనిశ్చయాన్ని వ్యక్తం చేస్తూ, ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కంటి దృష్టి పై జాగ్రత్తలు తీసుకోవాలి !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

కంటిదృష్టి, సంబంధిత వ్యాధుల పై తగు జాగ్రత్తలు తీసుకొని కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని విజయ నగరం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పిరిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నేత్ర సం బంధ అధికారిని అర్.సునీత విద్యార్థు లకు అవగాహన కల్పించారు. గురువా రం నాయుడువలస ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కంటి సమస్య లు ..తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగా హన మరియు విద్యార్థులకు ప్రాథమిక కంటి పరీక్షలను నిర్వహించారు.6వ తర గతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వారికి ప్రభుత్వం సులోచనాలను అంది స్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ కంటి విషయంలో వి ద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అక్షరాలు స్పష్టంగా లేకపోయినా, నొప్పి కలిగిస్తున్నా,ఎరుపుగా ఉన్న కంటి వై ద్యుడిని సంప్రదించాలన్నారు.ఆకుకూ రలు, క్యారెట్, గుడ్డు, పాలు పౌష్టికాహా రాన్ని తీసుకోవాలన్నారు. హెచ్ ఎం జె సి రాజు మాట్లాడుతూ విద్యార్థులు మొ బైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్నా రు.వాటివల్ల విద్యార్థులకు కంటి సమ స్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. దృష్టి లోపం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు అవగాహన కలిగి కళ్ళను సంరక్షించుకోవాలన్నారు. ఆశా వర్కర్ లక్ష్మీ పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య అందించాలి ఎమ్మెల్యే శిరీష దేవి

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే






**రంపచోడవరం ఎల్లో సింగం ప్రతినిధి):** విద్యార్థులకు గుణాత్మక విద్య అందించుటలో ఉపాధ్యాయులు క్రియాసీలకంగా వ్యవహారించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాలశిరీష దేవి అన్నారు. మండలం లోని కె. ఎర్రంపాలెం, ఇర్లపల్లి ఆశ్రమ పాఠశాలలను గురువారం ఆమె ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఆయా పాఠశాల ల్లో విద్యార్థుల కు అందిస్తున్న విద్యా ప్రమాణాలు పై క్షుణ్ణముగా అడిగి తెలుసు కున్నారు. అనారోగ్యం పాలైన విద్యార్థులు ఉన్నారా ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఇప్పటి వరకూ పూర్తి అయిన సిలబస్ వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యారులకు అందిస్తున్న మెనూలో ఎలాంటి రాజీ పడొద్దని సూచించారు. తాజా కూరగాయలు అందించాలని కాలం చెల్లిన పాలు తదితర సరుకులు ఉంటే వాటిని వినియోగించవద్దని సూచించారు. ఇర్లపల్లి ఆశ్రమ పాఠశాల లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇర్లపల్లి ఆశ్రమపాఠశాల లో కోతుల ఇబ్బంది చాలా ఎక్కువగా ఉందని దానికి సోలార్ కంచె ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

**క్రీడాకారులను అభిందించిన ఎమ్మెల్యే శిరీష దేవి**

క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దానిని విద్యార్థులు మంచిగా ఉపయోగించుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి కోరారు. గురువారం ఆమె కె. ఎర్రంపాలెం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇవ్వాలని సూచించారు. వారికి ప్రత్యేక మెనూ అమలు చేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియ జేస్తే పరిస్కారం చేస్తాన్నారు.అలాగే ఇటీవల కాలంలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన అంతరజిల్లా పోటీల్లో విజేతలుగా నిలిచిన బేలెం భరణి, కారం రిషిత సాయి లక్ష్మిలను అభినందించారు. అలాగే CH పాప, D మేఘన, CH సభిత మరియు CH తభితమరియు V లల్లీ, T సంధ్య లు చెస్, డిస్కస్ త్రోబాల్, బ్యాట్మెంటన్ లలో విజేతలుగా నిలిచిన వారికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. సూపర్ 50 ప్రోగ్రామ్ ద్వారా ఎంపిక చేసిన పాఠశాల ల్లో విద్యార్థుల సామర్థ్యం పరిశీలించి మెరుగ్గా విద్యాబ్యాసం సాగిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఆయా పాఠశాల ల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కె ఎర్రంపాలెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. లక్ష్మి, ఎస్ రాజేశ్వరి, వార్డెన్లు A నాగ దుర్గ దేవి, కె. రాజ్యలక్ష్మి, వ్యాయామోపాధ్యాయులు డి.సుగంధి, కె. రామాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# "కిసాన్ స్మార్ట్" స్టోర్‌ను ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి



**చిట్వేల్, అక్టోబర్ 16 (ఎల్లో సింగం ప్రతినిధి)** ఓబులువారిపల్లి మండలం గద్దలరేవుపల్లి గ్రామం చిట్వేల్ రోడ్ దారిలో ఏర్పాటు చేసిన "కిసాన్ స్మార్ట్" స్టోర్‌ను రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు ఏదోటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ స్మార్ట్ స్టోర్ మరియు యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు, మరియు పంటల మార్కెట్ ధరల వివరాలను సులభంగా పొందగలరు.ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి గారు మాట్లాడుతూ %-% "రైతుల అభివృద్ధి, సాంకేతిక ప్రగతి లక్ష్యంగా తీసుకున్న ఈ కొత్త ప్రయత్నం గ్రామీణ వ్యవసాయ రంగానికి దోహదం చేస్తుంది. వ్యవసాయ రంగంలో కూడా టెక్నాలజీ ప్రవేశం రైతులకు మేలు చేస్తోంది. ఇటువంటి వినూత్న సేవలు అందిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు వంటి ఔత్సాహికులు ప్రస్తుత సమాజానికి అవసరం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో చిట్వేల్, ఓబులువారిపల్లి, రైల్వే కోడూరు నియోజకవర్గాల కూటమి నాయకులు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కిసాన్ స్మార్ట్ ప్రారంభాన్ని స్వాగతించారు.





కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 27 కేజీలు, 4 అడుగుల వెడల్పుతో 9 తలల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినది.. శ్రీ = వేడి సోదరుడు లక్ష్మీనారాయణ అండ్ ఫ్యామిలీ వెండుగంపల్లి కుప్పం వారు తమ వద్ద ఉన్న 52 గ్రాముల పాత వెండిని అమ్మవారికి సమర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ???? చైర్మన్ BMK రవిచంద్రబాబు గారు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు

# గూగుల్ రాకతో రాష్ట్రనికి సరికొత్త కళ వచ్చింది

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి



**ఎల్లో సింగం అక్టోబర్.16** యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనే ద్యేయంగా ప్రపంచం గర్వించదగ్గ సంస్థ గూగుల్ రాష్ట్రానికి తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కింది,విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం డ్వాక్రా అంగన్వాడీ అధ్యక్షురాలు శ్రీమతి గులివిందల లీలావతి అన్నారు,సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రివర్యులు నారా లోకేష్ అహర్నులు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తుండటంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు, విశాఖ కేంద్రముగా గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ డేటా సెంటర్లో ఏర్పాటు చెసేలా ఎ౦వోయూ కుదుర్చుకోవడంఆనందంగా ఉందన్నారు, ఎంగేస్టే స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హై ఎస్ట్ ఇన్స్టుమెంట్ స్టేట్ గా నిలుస్తుందని స్పష్టం చేశారు, దేశంలోనే 15 మిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సాధించడం ఇదే తొలిసారినీ అన్నారు,12 నెలలు పాటు శ్రమించి పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రూ 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టె గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషికి అభినందనీయమన్నారు, హైదరాబాదులో మైక్రో సాఫ్ట్ రావడం టేక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజ్ అయిందొ ఇప్పుడు కూడా గూగుల్ విశాఖకు రావడం రాష్ట్ర అభివృద్ధికి గేమ్ చేంజ్ గా మారుతుంది అని ఆకార్షించారు,దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంశీసిస్తుంటే,, వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి అ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు, ఈ గూగుల్ హబ్ లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జి మెయిల్, వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచి ప్రపంచానికి అందించబడతాయని ఆమె పేర్కొన్నారు,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి,సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు గారికి. కృతజ్ఞతలు నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

# పంచాయతీ సర్పంచులు 2 రోజుల శిక్షణ



**చిట్వేల్ అక్టోబర్ 16 (ఎల్లో సింగం ప్రతినిధి )** చిట్వేల్ఎంపీడీవో కార్యాలయం లో 2 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈశిక్షణ కార్యక్రమం పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శు లు,డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకోసం నిర్వహించబడుతుందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం మరియు శనివారం రెండు రోజుల పాటు "అన్యువల్ యాక్షన్ ప్లాన్ అండ్ ఆర్ఫ్‌జీవీఎం 2025-26" పై శిక్షణ ఇవ్వబడుతుంది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి, హాజరు తప్పనిసరిగా ఉండాలని కార్యదర్శులు, సిబ్బందిని ఆయన ఆదేశించారు

# వికె ఓపెన్ కాస్ట్‌ను ప్రైవేకరిస్తే ఉద్యమాలు తప్పవు

- కార్మిక హక్కులకు బంగంకలిగించే చర్యలు మానుకోవాలి
- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని
- కూనంనేని సమక్షంలో పలువురు కార్మికులు ఏఐటీయూసీలో చేరిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సింగరేణి : కొత్తగూడెం ఏరియా పరిధిలో నూతనంగా ప్రారంభం కానున్న 'వికె ఓపెన్ కాస్ట్' ఉపరితల గని బొగ్గు వెలికితీత పనులను కాంట్రాక్టుకు అప్పగిస్తే ఉద్యమాలు తప్పవని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వికె కోల్ మైన్ (వికెఓసి), పివికె 5బి మైన్స్లో జరిగిన పిట్ మీటింగులకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వికె కోల్ మైన్ (వికెఓసి), పివికె 5బి మైన్స్లో జరిగిన పిట్ మీటింగులకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ప్రైవేటీకరణ అంటే మక్కువ అని, ప్రజలకు చెందాల్సిన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే చర్యలకు పాల్పడుతున్నారని దీన్ని కార్మికవర్గం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులకు బంగం కలిగించే చేచర్యలను ఏలికలు మానుకోవాలన్నారు. స్ట్రక్చరల్ సమావేశాల్లో గుర్తింపు సంఘం లేవనెత్తిన సమస్యలు, డిమాండ్లపై యాజమాన్యం స్పందించి తక్షణం పరిష్కరించాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. మైన్స్ విసిట్ సందర్భంగా యువ కార్మికులు వాంకుడోత్ హీరాలాల్, దేవర సురేష్, ఇస్లావత్ అశోక్, బాలకృష్ణ, అనిల్, రవి, రాములు, లెనిన్, సురేందర్ నాథ్ రెడ్డి తదితరులు కూనంనేని సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు, వీరికి కూనంనేని ఎర్ర కండువాకప్పి యూనియన్లోని ఆహ్వానించారు. జిఎం కార్యాలయాన్ని సందర్శించిన కూనంనేని కొత్తగూడెం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని




సాంబశివరావు గురువారం సందర్శించారు. జనరల్ మేనేజర్ శాలేంరాజు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్మికుల సమస్యలు, కార్మికవాడల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంపై చర్చించారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, రమణమూర్తి, గట్టయ్య, సుధాకర్, ప్రసాద్, హుమాయూన్, సందబోయిన శ్రీనివాస్,ఎస్ నాగేశ్వర్రావు, భూక్యా రమేష్, బండారు మల్లయ్య, రాంచందర్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.

# గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు మరియు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని చెప్పారు. పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డి ఎస్ ఏ ) తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలి" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం%-%భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదవర్గాల భరోసా

## కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### 68మంది లబ్దిదారులకు రూ.33.68లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : అత్యవసర పరిస్థితిలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదవర్గాల ముఖ్యమంత్రి సహాయనిధి పథకం భరోసా అని, ఈ పథకాన్ని పేదప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసికోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో గురువారం సిఎం రిలీఫ్ ఫండ్ పథకంలో 68 మందికి మంజూరైన రూ.33.68లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఈ పథకంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబ్బుల శాతం చాలా తక్కువగా ఉంటోందని, చెల్లింపు శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పథకం మంజూరులో ఆస్పత్రుల నుంచి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని, దీన్ని అధిగమించేందుకు ఆస్పత్రుల యాజమాన్యాలకు అవగాహన కల్పించాలని, అనుమతులు లేని ఆస్పత్రుల వలన పథకం అమలయ్యే పరిస్థితులు ఉండటం లేదని, ఇలాంటి ఆస్పత్రులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు,




కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ బీసీ ఉద్యమ కార్యాచరణ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. సామాజిక తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న మా పార్టీ వారి నిర్ణయాన్ని స్వాగతించి గత ఎన్నికలలో వారికి మద్దతు ప్రకటించాం.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకుని వచ్చిన G.O.9 కు పూర్తిగా తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు ఇస్తున్నాము.

ఇప్పటికే హైకోర్ట్ లో నడుస్తున్న కేసులో రిజర్వేషన్లకు మద్దతుగా మా పార్టీ నుండి ఇంప్లీడ్ కావడం జరిగింది.బీసీ సంఘాల జేఏసీ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నాము.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొఇచ్చిన బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలి.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగాలు, ఎన్నికల్లో 42% కల్పిస్తూ పంపిన బిల్లును రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలి.విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా శాసనసభ చేసిన బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలి

కేంద్ర ప్రభుత్వం వెంటనే బిల్లును ఆర్డినెన్స్ ద్వారా షెడ్యూల్ 9 లో చేర్చాలి.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి అన్ని పార్టీలను ముఖ్యమంత్రి తీసుకెళ్లాలి

రాష్ట్ర పార్టీ కార్యాచరణ లో భాగంగా

16 - 10- 2025న మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం

17 - 10 - 2025న జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించడం 18-10-25 న బీసీ జాక్ ఇచ్చిన రాష్ట్రబంద్ లో క్రియాశీలకంగా పాల్గొనడం.ఈ విలేకరుల సమావేశం నందు రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే నభి సాహెబ్ జిల్లా అధ్యక్షులు బరగడి దేవదానం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాఉప్ప పాల్వంచ పట్టణ అధ్యక్షులు ఎస్డిటి హుస్సేన్ పాల్వంచ మండల అధ్యక్షులు బుడగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సిపిఐలో చేరిక

**-సింగభూపాలెం గ్రామీణులకు సిపిఐ అండగా ఉంటుంది**

**-పోరాటాలు, ఉద్యమాల ఫలితమే సిపిఐకి జనాదరణ**

**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గురువారం సిపిఐలో చేరారు. నల్లవెల్లి ఏసురత్నం, ధీట్ల ఇమ్మానియేలు, గోరంట్ల వేణు, తంబళ్ళ సన్నీ, కల్లో డేవిడ్ రాజు, మైపా రాజు, దారా దేవదానం, శెట్టి అరుణ భీమాల వసంత, పురేటి సామేలు తదితరుల నాయకత్వంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా వందేళ్లుగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్నాని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా, అందుబాటులో ఉంటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ఘన విజయాన్ని అందించడం ద్వారా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ నందు అత్యాధునిక L-45 లేత్ మెషిన్ ను ప్రారంభించిన జిఎం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కార్పొరేట్ పరిధి లో గల సెంట్రల్ వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసిన అత్యాధునిక L-45 లేత్ మెషిన్ ను తేదీ 16.10.2025, గురువారం నాడు జిఎం(ఈ అండ్ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు ప్రారంభించారు.ఈ సంధర్భముగా జిఎం(ఈ అండ్ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు గారు మాట్లాడుతూ సంస్థ ప్రగతే ధ్యేయం గా పనిచేసే ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు మరియు డైరక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు సూచనల మేరకు 1.45 కోట్ల వ్యయం గల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న %ూ%-45 లేత్ మెషిన్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని, ఈ యంత్రం సహాయం తోఅత్యంత వేగం, కచ్చితత్వంతో కూడిన బొగ్గు ఉత్పత్తి రవాణా లో వాడే డ్రమ్ము హబ్బులు, ఫ్యాన్ సాఫ్ట్ లను తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తిని తయారు చేయడంలో సహాయపడుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమములో జిఎం (ఈ అండ్ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఏజిఎం(ఈ అండ్ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, అప్రెంటిస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభిప్రాయం సేకరణ

### పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక : టీపీసీసీ నాగా సీతారాములు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

మణుగూరు : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికను పారదర్శకంగా జరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. పినపాక నియోజకవర్గం మణుగూరులో డీసీసీ అధ్యక్ష ఎన్నిక నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఏఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు టీపీసీసీ అబ్జర్వర్స్ ఈడ్పుగంటి సుబ్బారావు, సాగరిక, సంజీవ్ ముదిరాజ్, కోఆర్డినేటర్ కె నాగేందర్ రెడ్డి లతో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుల ఎన్నికకు అధిష్టానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని సాధారణ ప్రజలతో పాటు మేధావుల ద్వారా అభిప్రాయాన్ని సేకరిస్తామని, జిల్లా అధ్యక్ష ఎంపికపై ఎలాంటి ఒత్తిళ్లు ఉండవని, పైరవీలకు తావు లేకుండా ఎన్నిక చేపడుతామని స్పష్టం చేశారు. నివేదికను అధిష్టానానికి అందిస్తామని , అధిష్టానం నిర్ణయమే తుది నిర్ణయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓబీసీ, మహిళా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తుందన్నారు.

## కుప్పంలో సూపర్ GST సూపర్ సేవింగ్స్ కార్యక్రమం







కుప్పం ఎల్లోసింగం కుప్పం

సూపర్ GST సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా రవాణా మరియు లాజిస్టిక్ రంగానికి, వాహనాల కొనుగోలు మరియు నిర్వహణ కార్చుపై జీఎస్టీ 2.0 లాభాలను ప్రజలకి తలియచేసేందుకు కుప్పం ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సమన్వయ కమిటీ ఛైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.ఈకార్యక్రమంలో కడ సభ్యులు రాజకుమార్ గారు,మున్సిపాలిటీ ఛైర్మెన్ సెల్వరాజ్ మున్సిపాలిటీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ గారు,కుప్పం RTO,మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు క్లస్టర్ ఇంఛార్జీలు & యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటా

## పి ఎల్ ఆర్(దీపావళి)బోనస్ చెల్లించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

గురువారం నాడు పోచారం మున్సిపాలిటీ చౌదరి గూడ ఓ. యూ కాలనీ లో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులకు గత నెల 29 వ తేదీన 2024-2025 ఆర్థిక సంవత్సరం లో సంస్థ లాభాల వాటాలో 34శాతం చెల్లించడం వలన కార్మికులు ఉత్సాహంగా దసరా పండుగ జరుపుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు చెల్లించే ఈ సంవత్సరపు పి ఎల్ ఆర్ బోనస్ రూ.1,03,000 ఈ నెల 17 న చెల్లిస్తామని యాజమాన్యం పత్రిక ప్రకటన ద్వారా తెలిపింది. కానీ ఆర్థిక సంవత్సర లాభాల వాటా, దీపావళి బోనస్ కూడా పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు ఒకే తేదీన చెల్లింపులు గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుట లేదు. రిటైర్డ్ ఉద్యోగులకు సంస్థ చెల్లించిన ప్రావిడెంట్ ఫండ్,గ్రాట్యుటీ సొమ్ము ఇంటి నిర్మాణాలు,కుటుంబ సభ్యుల వివాహాలకు ఖర్చు చేయబడింది.30,40 సంవత్సరాలు సంస్థ అభివృద్ధికి పాటు పడి గత ఆర్థిక సంవత్సరం లో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు లభించే లాభాల వాటా, దీపావళి బోనస్ కొరకు నిరీక్షించడం బాధాకరమైన విషయం.సాంకేతికంగా అగ్రగామిగా ఉండి క్షణాల్లో గణాంక వివరాలు తెలిపే వ్యవస్థ ఉన్నప్పటికి చెల్లింపులో జాప్యం ఎందుకో అని రిటైర్డ్ ఉద్యోగులు వాపోతున్నారు. కనుక పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు కూడా ఈ నెల 17 న దీపావళి బోనస్ తో పాటు పెండింగ్ లో ఉన్న లాభాల వాటా చెల్లించి రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలలో దీపకాంతులు వెదజల్లాలని,సింగరేణి విశ్రాంత ఉద్యోగులు యాజమాన్యాన్ని వేడుకుంటున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు కంచ బీరయ్య,గీస కనకయ్య, పొగాకు రవీందర్, ఎం.డి.రఫీక్ అహమద్,కె.జి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సయ్యద్ కరీముల్లా కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ : పాల్వంచ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ కరీముల్లా కుమార్తె నజీయా,ఇజాజ్ అహ్మద్ ల వివాహం సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. జండాలబజార్ లో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల షాదీ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,సందు ప్రభాకర్,అన్వర్,నజీర్ రెహమాన్,జానీ మియా,మాదిరాజు మధు,కరీం,కాజా,బాబా,యాకయ్య తదితరులు పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్ నివాసి తోట సత్యనారాయణ నరసమ్మ ల మనుమరాలు తోట రఘు,సాయిలక్ష్మీల కుమార్తె చిరంజీవి సుమసహస్ర ఓణీల అలంకరణ వేడుకల్లో కొత్వాల సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న గౌడ్,బాదర్ల జోషి,ఆకుల ఆనంద్,తోట భాస్కరరావు,ప్రసాద్ కృష్ణ,బండి జానకిరామ్,బాదర్ల బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు బిల్లు అమలుకై ఈనెల 18 న జరుగు బందుకు

### సిపిఐ పూర్తి మద్దతు : కంచర్ల జమలయ్య




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం బ్రాహ్మణ పార్టీగా పేరుందిన బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తుంది అందుకే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ద్వంద వైఖరి ప్రదర్శిస్తుంది బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదించకపోవడం బిజెపి కుట్రలో భాగమేనని కంచర్ల విమర్శించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే జీవోతోపాటు స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం విచారకారి మన అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంటు సమావేశం నిర్వహించి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలకు సహకరించాలని కంచర్ల డిమాండ్ చేశారు బీసీలకు న్యాయం జరగకపోతే ఈనెల 18న జేఏసీ నిర్వహించే రాష్ట్ర బంద్కు కొత్తగూడెం సిపిఐ పట్టణ సమితి పూర్తి మద్దతు తెలుపుతుందని ఈ బందులో అధిక సంఖ్యలో సిపిఐ శ్రేణులు పాల్గొని బందును విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కే ఫహీమ్ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ ,పిడుగు శీను, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి నిమ్మగడ్డ వెంకటేశ్వరావు, సహాయ కార్యదర్శి కొల్లాపూర్ ధర్మరాజు త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, సహాయ కార్యదర్శి బోయిన విజయకుమార్ పొల్లోజు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్ధిదారులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా,వారి సమస్యలను గమనించిన తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గారు తక్షణమే స్పందించి,సిఫార్సు లేఖలతో కూడిన ఫైల్స్‌ను సీఎంఓ కార్యాలయానికి పంపించారు.ఈ క్రమంలో,నాడు తన కార్యాలయంలో గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్.జానీ బేగం మరియు కూటమినేతల సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి మరియు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అశ్వరావుపేట మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు

### ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు.

దీనిలో భాగంగా....

అశ్వారావుపేట మండలంలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతను నిర్వర్తించాలని అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి పిలుపునిచ్చారు.చైతన్యం పేరుతో నెల రోజుల పాటు అశ్వారావుపేట మండలం వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు అశ్వరావుపేట రింగ్ సెంటర్ వద్ద మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను గురించి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ నెల రోజుల పాటు పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాద్యతగా సహకారం అందించాలని కోరారు.మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,వారిలో చైతన్యం నింపేందుకే జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అశ్వరావుపేట పట్టణంలో గంజాయి హాట్స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం,ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం,వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు.చైతన్యం సే నో టు డ్రగ్స్ ఎస్.టు లైఫ్ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు ఎస్సైలు రామ్మూర్తి అఖిల మరియు సిబ్బంది పాల్గొన్నారు.



కుప్పంఎల్లోసింగం


కుప్పం శాసన మండలి సభ్యులు ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సార్ గారి సూచనలు మేరకు ఈరోజు కుప్పం మండలం మంకలదొడ్డి పంచాయితీ పెద్దగోపనపల్లి గ్రామస్తులకు తాగేదానికి నీళ్ల లేకుండా చాలా ఇబ్బంది పడతా ఉంటే 15 రోజుల్లోనే కొత్త బోర్ కొత్త ట్రాన్స్ఫారం పెట్టి సమస్య పరిష్కారం నకు చర్యలు చేపట్టిన రెస్కో డైరెక్టర్లు లు మురళి అరోగర మాజీ సింగల్ విండో చైర్మన్ AV రవి పంచాయతీ పార్టీ అధ్యక్షులు పూవీ స్థానిక బూత్ ఇంచార్జి తదితరులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## వీఆర్వో పై చర్యలు తీసుకోవాలి !

### గిరిజన సంక్షేమ సంఘం డిమాండ్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

మన్యం జిల్లా పార్వతీపురం మండలం డి.కే పట్నం సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వీఆర్వో కృష్ణారావు విధులు సక్రమంగా నిర్వహించటం లేదని సచివాలయానికి ఎప్పుడు వస్తారో తెలియదని,రెవెన్యూ సమస్యలపై గిరిజనలు సచివాలయానికి వెలితే ఆయన అందుబాటులో ఉండరని ,దీనివలన సమయం,వ్యయప్రాస జరుగుతుందని కావున ఈ వీఆర్వో మాకు వద్దని గిరి జన సంక్షేమ సంఘం నాయకులు డి మాండ్ చేశారు. ఈయన చెప్పిన విధం గా కొందరు గిరిజనలు బుధవారం రెవె న్యూ సమస్యలపై వెళ్తే వీఆర్వో సచివా లయానికి రాలేదు. కావున ఈ వీఆర్వో పై చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు పార్వతీపురం ఎ మ్మెల్యే బోనె ల విజయ్ చంద్ర కు విజ్ఞప్తి చేస్తున్నట్లుగిరిజన సంక్షేమం సంఘం నాయకులు తాడంగి సాయిబాబు, ఉర్లక నాగార్జున తదితర గిరిజనులు తెలిపారు.





## జిల్లా కోర్టు భవన సముదాయాల నిర్మాణానికి అనుమతులు మంజూరు

### ఫలించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని కృషి

- హర్షం వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు, జిల్లా ప్రజలు.
- కొత్తగూడెం పట్టణంలో 10 ఎకరాల్లో నిర్మాణం కానున్న ఆధునిక కోర్టు భవనాలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లు సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు నూతన భవనసముదాయాల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాలు శిథిలావస్థకు చేరడం, అసౌకర్యంగా ఉండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధునిక నూతన నిర్మాణాలకు చేసిన కృషి ఫలించింది. టెన్ ప్లస్ టూ జిల్లా కోర్టు భవనాలు, పోక్సో అండ్ ఫ్యామిలీ కోర్టులతో సహా నిర్మాణాలు చేపట్టేందుకు ఆర్ అండ్ బి, రాష్ట్ర ఆర్కిటెక్ట్ వింగ్ నుంచి సత్వరమే చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ భవనాలను పట్టణ పరిధిలోని కొత్తగూడెం ప్యూన్ బస్తి ఏరియా సర్వే నెంబరు 143లోని 10 ఎకరాల స్థలంలో నిర్మించనున్నారు. గౌరవ తెలంగాణ హై కోర్ట్ ఆదేశాల మేరకు, పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం చేయడం, సాయిల్ టెస్టు, లేఅవుట్ ప్రణాళిక, నిర్మాణ రూపకల్పన సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లు నియామకానికి ఆర్ అండ్ బి శాఖా ఇప్పటికే టెండర్లు ప్రకటించింది. ఈ టెండర్ ప్రక్రియను కొత్తగూడెం ఆర్ అండ్ బి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చేపట్టనున్నారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తిచేసికొని నిర్మాణాలు చేపట్టనున్నారు. కోర్టు భవన సముదాయాలు పూర్తయితే జిల్లా న్యాయవ్యవస్థకు ఆధునిక మౌలిక సదుపాయాలు సమకూరనున్నాయి. నూతన భవన నిర్మాణాలకు, స్థల సేకరణకు కృషిచేసి ఎమ్మెల్యే కూనంనేనికి న్యాయవాదులు, జిల్లా ప్రజలు, వివిధ వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## సీఎం సహాయనిధి పేదలకు అభయ హస్తం ....

### ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలానికి చెందిన లబ్ధిదారునికి అనారోగ్యం కారణంగా,అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫం డ్ నుండి వచ్చిన చెక్కును లబ్ధిదారు డు కు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అందజేశారు. మరియు వీరఘట్టం మండలం నడుకూరు గ్రామానికి చెందిన తాడి అశోక్ కుమార్ కు రూ.89,928 లు, చిటపుడివలస గ్రా మానికి చెంది మొనంగి కౌశిక్ కు రూ.4 2 వేలు చెక్కును అందజేశారు.రెండు గ్రామాల ప్రజలు, నాయుకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంటే ప్రతి కుటుంబానికి అండగా ఉండే ప్రభుత్వం అని సీఎం చంద్రబాబు నాయుడు,డి ప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జయకృష్ణ ప్రజలు పక్షాన ఉండే నాయ కులు అని ఇలాంటి నాయకులు వలన ఆంధ్రప్రదేశ్లో ఏ కుటుంబానికి ఎలాంటి నష్టం ప్రమాదం జరిగిన వారు మా కుటుంబాలు కోసం అండగా ఉండే నాయకుల ప్రభుత్వం ఎప్పటికి పదిలం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయుకులు మాజీ ఏఎం సీ చైర్మన్ పొందిలాపు కృష్ణమూర్తి నా యుడు, టీడీపీ మండల నాయకులు ఉదయ్ భాస్కర్,జామి లక్ష్మి నారాయ ణ, బళ్లా హరిబాబు, టీడీపీ అరుకు పార్లమెంట్ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వ రావు, మాచర్ల అనిల్ బాబు తదితరు లు పాల్గొన్నారు...

## ఆహార వృధాను అరికడదాం !

### కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-




అన్నాన్ని దైవంగా భావించి ప్రతివారు ఆహార విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆహార వృధాను అరికట్ట వలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినో త్సవం నేపథ్యంలో గురువారం కారుణ్య కార్యాలయంలో గోడ పత్రికల ప్రదర్శన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎంతో మంది ఆహారం లేక అల్లాడి పోతుంటే మరోవైపు అధిక మొత్తంలో ఆహారం చెత్తబుట్టలో ఆహారాన్ని పార ద్రోలితుందన్నారు.వేడుకల్లో,హొటళ్లలో, రెస్టారెంట్లలో ఆహారం వృధా అవుతుం దని అన్నారు. మెరుగైన ఆహారం, మెరు గైన భవిష్యత్ కోసం చేయి చేయి కలు పుదాం అన్న నినాదంతో ఆహార వృధా ను అరికట్టేందుకు నడుం బిగించాల న్నారు. ఆకలి కేకలు లేని ప్రపంచాన్ని నిర్మించాలంటే ఆహార వృధాను అరిక ట్టేందుకు అందరూ కృషి చేయాల్సిన అ వసరం ఉందన్నారు.ఆహారాన్ని వృధా గా పారబోస్తే ఆహారాన్ని పండించటాని కి అవసరమైన నీరు,ఎరువులు, విలువై న మానవశ్రమ, డబ్బు వృధా అవుతు న్నాయని అన్నారు. పాఠశాల దశ నుం డే విద్యార్థులకు అవగాహన కల్పించాల న్నారు.రెస్టారెంట్లలో,హొటళ్లలో,వేడుకల్లో మిగిలిన ఆహారాన్ని సేకరించి అవ సరమైన వారికి అందించాలన్నారు. స్వ చ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. ఆహార వృధా పై సమాజానికి అవగాహన కల్పించిన్నప్పు డే ప్రయోజనం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కారుణ్య చీఫ్ ట్రస్టీ పి వి ఏ మెర్సీ రాజ్, కార్యదర్శి ప్రవీణ్ కుమా ర్, సభ్యులు రామకృష్ణ,అశోక్, చిన్నా రావు,రాజు తదితరులు పాల్గొన్నారు...

## భారీగా తరలిన కూటమి నాయకులు కార్యకర్తలు

హొళగుంద ఎల్లో సింగం న్యూస్



హొళగుంద మండలం నుండి కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లినట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోవింద్ గౌడ్ చిన్నహేట శేషగిరి మురళి రైస్ మిల్ దుర్గాప్ప జనసేన మండల కన్వీనర్ అశోక్ బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా గురువారం ఉదయం ఎనిమిది గంటలకు దాదాపుగా మండలం నుండి 20 బస్సులు తదితర వాహనాల్లో భారీగా తరలినట్లు వారి తెలిపారు ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూల్ లోని బహిరంగ సభకు తరలి వెళ్లినట్లు వారు పేర్కొన్నారు



దొడ్లేరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి :::

బీ పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలోని దొడ్లేరు గ్రామంలో 1987 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కడిమెళ్ళ నరసరాజు గోసంగి ప్రసాదు మరియు దొడ్లేరు గ్రామ ఆర్.ఎం.పీ. వైద్యులు కడిమెళ్ళ చిన్న నరసరాజు ఆధ్వర్యంలోఅక్టోబర్ 15 తేదీ బుధవారం రోజున దొడ్లేరు జిల్లా పరిషత్ హైస్కూలు నందు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మరియు అధ్యాపాకులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు గురించి తెలియపరచారు అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్స్ పంచిపెట్టారు ఈ కార్యక్రమానికి సహకరించిన స్కూల్ అధ్యాపకులకు ధన్యవాదములు తెలియచేసారు అనంతరం జోహార్ ఏపీజే అబ్దుల్ కలాంకి జోహార్,జై జవాన్, జై కిసాన్, భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదంతో విద్యార్ధిని విద్యార్థులు నినాదములతో స్కూల్ ప్రాంగణం మారుమ్రోగింది విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపకులు,డాక్టర్ నరసరాజు ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి జిల్లాకి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతూ సందేశాన్ని ఇచ్చారు

## పిల్లలకు “నో” చెప్పే ధైర్యం!

### -ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాలతో శక్తి టీం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు





చిట్వేల్ అక్టోబర్ 16 ( ఎల్లో సింగం ప్రతినిధి)

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా చిన్నారుల భద్రతకు పోలీసుల భరోసా పెరుగుతోంది. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం శక్తి టీం బృందాలు పాఠశాలలు, బాలల కేంద్రాలలో “గుడ్ టచ్ – బ్యాడ్ టచ్” అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో శక్తి టీం అధికారులు చిన్నారులకు‘బ్యాడ్ టచ్’ ఎదురైతే ధైర్యంగా “నో” అని చెప్పి, వెంటనే ఆ స్థలం విడిచి వెళ్లాలని సూచించారు. ఇబ్బందులను దాచకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పాలని, అత్యవసరమైతే 112 (పోలీస్) లేదా 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) కు కాల్ చేయాలని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ “ప్రతి చిన్నారి భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండి, వారు చెప్పే ప్రతీ విషయాన్ని శ్రద్ధగా వినాలి. భయం లేకుండా పోలీసులకు సమాచారం ఇవ్వండి. పిల్లల పట్ల సురక్షితమైన సమాజం కోసం అందరూ కలసి కృషి చేయాలి,” అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా మారి, చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి.

# రుయా ఆసుపత్రిలో తొలగించిన 50 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

## నేడు డి సి ఎల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా





తిరుపతి 16 (ఎల్లో సింగం)
రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి పనిచేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని ఎనిమిది రోజులు పని చేయించుకుని తొమ్మిదవ రోజు నుంచి మీరు 50 సంవత్సరాలు పైబడింది కాబట్టి రేపటి నుంచి పనిలోకి రావద్దని హఠాత్తుగా కార్మికులను తొలగించారు. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను తొలగించడం సరైన విధానం కాదని నేడు డీసీఎల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి ఏసీఎల్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్మికులు గత ఆరు రోజులుగా రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి బుజ్జి, ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు జి చినబాబు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలోనే తల మాణికంగా ఉన్న అతిపెద్ద ఆసుపత్రి 1260 బెడ్ల సామర్థ్యం గల ఆసుపత్రి 1260 బెడ్లకు దాదాపు 600 మంది పైచిలుకు కార్మికులు అవసరం ఉంటే కేవలం రెండు మూడు వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో రుయా ఆసుపత్రి ఉన్నది. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులుపరిణామాలు జరుగుతున్నాయని అన్నారు. గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను అనుభవం కలిగి ఉన్న కార్మికులను పనులు చేయకపోతే పనులలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోమని చెప్పాలి పనిచేయడం లేదంటే తొలగించాలి తప్ప బాగా పనిచేస్తున్నటువంటి కార్మికులను కరోనా సమయంలో ఒక్కొక్క కార్మికుడు కార్మికురాలు 10 వార్డులు 12 వార్డులు శ్రమించి పనిచేసిన అనుభవం కలిగినటువంటి కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం చట్ట విరుద్ధం అన్యాయం అని తెలిపారు. కాంట్రాక్టర్ ఏది అనుకుంటే అది చట్టం కాదని కాంట్రాక్టర్ రాసుకున్న ఎం ఓ యు కార్మిక చట్టం కాదని కార్మిక చట్టం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుడు 60 సంవత్సరాల వరకు పనిచేయచ్చని ఈ విషయాన్ని కాంట్రాక్టర్ తెలుసుకోవాలి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని ఏ చట్టంలో ఉందని, ఆ రకంగా ఏ ప్రభుత్వము తీర్మానం చేయలేదని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భాస్కర్ నాయుడు తీరు సరైన విధానం కాదని తన వైఖరి మార్చుకొని తొలగించిన 50 మంది కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకొని యధాతధంగా పనుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏసీఎల్ ధర్నా కార్యక్రమం వద్దకు విచ్చేసి కార్మికులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి ఈ రకంగా అర్ధాంతరంగా తొలగించడం అన్యాయమని కచ్చితంగా కార్మికులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ప్రభాకర్ తొలగించిన కార్మికులు లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బిబి, పి సుబ్రహ్మణ్యం, పి రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, పి లక్ష్మీదేవి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు కే వేణుగోపాల్రుయాఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం

## సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం
ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే మన ప్రభుత్వ లక్ష్యం అని సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యం సమావేశంలో తెలియజేశారు. నాయుడుపేట వాసి, బ్రెయిన్ ట్యూమర్ తో గత కొంత కాలం గా బాధపడుతున్న రామశెట్టి బాలాజీ కి ఆపరేషన్ వైద్య ఖర్చుల నిమిత్తం, (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ 3,00,000 (మూడు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అందించడం జరిగింది. త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రభుత్వం ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్ తదితరులు ఉన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపురం వ్యాపారవేత్త మరియు టిడిపి నాయకులు కొత్తకోట ప్రసాద్ జయంతి దంపతుల కుమారుడు గణసాయిప్రసన్న వివాహ వేడుకలు బొబ్బిలి టి.బి.ఆర్ కన్వెన్షన్ లో గురువారం జరిగాయి. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణసాయిప్రసన్న, మౌనిక దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు అభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించిన జనసేన నాయకులు



చిట్వేల్, (ఎల్లో సింగం ప్రతినిధి)
మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన 'జనవాణి' కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , జోగినేని మణి , మాదినేని కనకరాజు , ఆలం రమేష్ , ఏనుగుల జగన్ మోహన్ రాయల్ , ఆనాల సునీల్ కుమార్ , పసుపులేటి రమణ పాల్గొన్నారు.రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు ఎప్పటినుండో ఆకాంక్షలుగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వినతి పత్రం అందజేశారు.
ఆ వినతిలో ప్రధాన అంశాలు ఇవి:

1. కోడూరు – వెంకటగిరి రోడ్ పనులు పూర్తి చేయడం
2. రైల్వే కోడూరు RTC బస్టాండ్ నిర్మాణం
3. అనంతరాజుపేట అప్సర జ్యూస్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ
4. రైల్వే కోడూరు అండర్ డ్రైనేజ్ పనులు వేగవంతం చేయడం
5. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణానికి నిధులు సమకూర్చుట
6. చిట్వేల్ మండలం – అనుంపల్లి వద్ద బ్రిడ్జ్ నిర్మాణం
7. చిట్వేల్ మండలం – శింగనమల వీధి సిమెంట్ రోడ్డు పూర్తి చేయడం

రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను, వారి అభివృద్ధి అవసరాలను ప్రాముఖ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ నాయకులు ఈ వినతిని జనసేన నాయకత్వానికి సమర్పించారు.

# రైల్వేకోడూరులో "కస్తూరి" వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న బత్యాల చంగల్ రాయుడు



చిట్వేల్ అక్టోబర్ 16 (ఎల్లో సింగం ప్రతినిధి)
గురువారం రైల్వేకోడూరు పట్టణం చిట్వేల్ రోడ్డులోని విజయ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఘనమైన వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు. ఓబులవారిపల్లి మండలం కాకర్లవారిపల్లి గ్రామానికి చెందిన కస్తూరి శివయ్య కుమారుడు మోజేష్ వివాహం జాహ్నవి తో వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బత్యాల చంగల్ రాయుడు నూతన వధూవరులను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం

## ఎంపీడీవో విజయలలిత... సూపర్వైజర్ షీభారాణి ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీమంతం చిన్నారులకు అన్నప్రాసన పౌష్టికాహార తయారీపై అవగాహన





హొళగుంద ఎల్లో సింగం న్యూస్

8వ రాష్ట్రీయ పోషణ మహొత్సవం మండల కేంద్రమైన హొళగుంద లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శిభారాణి ఎంపీడీవో విజయ లలిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ కేంద్ర... రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అమలు చేస్తున్న పోషణ్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీల ద్వారా పోషకాహారం, పోషణ పై పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని హొళగుంద లో అంగన్వాడి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించమని అన్నారు సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ నెల 16వ తేదీ వరకు నెల రోజులపాటు పోషణ, ఆహార పద్ధతులు, బలవర్ధకమైన ఆహారం, స్థానికానికి మద్దతు , సమగ్ర పోషణకు డిజిటలికరణ ద్వారా మద్దతు వంటి కార్యక్రమాలను వివరిస్తూ ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా స్థూలకాయ నివారణకు నూనెల వినియోగం తగ్గింపు, బాల్య దశ సంరక్షణ మరియు విద్య కొరకై పోషన్ కూడా చదువు కూడా అంటూ నినాదం, శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు (ఐవైసీఎఫ్ ), గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది స్థానికానికి మద్దతు, డిజిటలైజేషన్ కోసం స్వరం తో సమన్వయ చర్యలు మరియు డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణకు బలమైన అడుగు అంటూ కార్యక్రమానికి హాజరైన అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులు బాలింతలు లకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలలో ఉన్న పోషకాలను గురించి వివరించి, చిరుధాన్యాలతో వంటలను తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో విజయ లలిత అంగన్వాడి సూపర్వైజర్లు షీభారాణి... పద్మావతి... సౌభాగ్య... ఈరమ్మ మాట్లాడుతూ పౌష్టికాహారం యొక్క ప్రయోజనాలను తెలియజేశారు. గర్భవతులు... బాలింతలు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వారిలో రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉండడంతోపాటు గర్భంలో ఉన్న శిశువుకు... అనంతరం చిన్నపిల్లలకు పోషకాల సక్రమంగా అంతాయని తెలియజేశారు. పోషకాహారం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి బలమైన ఆరోగ్యవంతమైన సమాజంలో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బాలింతలకు ఎంపీడీవో విజయా లలిత... అంగన్వాడి సూపర్వైజర్లు షిభారాణి పద్మావతి సౌభాగ్య ఈరమ్మ లు శ్రీమంతాలను నిర్వహించారు. అదేవిధంగా చిన్నపిల్లలకు అన్నప్రాసన జరిపించి ఆశీర్వదించారు. పౌష్టికాహారం తయారు చేసుకోవడం పౌష్టికాహారాన్ని తీసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ మహిళలు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సూపర్ జీఎస్టీ

## -2.0 తో ప్రతి కుటుంబానికి ఆర్థిక అభివృద్ధి

### -జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, అధికారులు,కూటమి నేతలు..




విజయవాడ, :ఎల్లో సింగం (

జీఎస్టీ తగ్గడం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఏపీ లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సూపర్ జీఎస్టీ తో మేలు జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ నియోజకవర్గం లోని శివాలయం సెంటర్ నుంచి స్వాతి థియేటర్ వరకు సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీని ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, గద్దె శ్రీనివాస్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ (భవానిపురం) వీ వెంకటేశ్వరరావు అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ ( పార్క్ రోడ్ ) గద్దె నాగేశ్వరరావు అసిస్టెంట్ కమిషనర్ జిఎస్టి (ఇంద్రకీలాద్రి సర్కిల్) జీవీఎస్ఎన్ మూర్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్,సీ గీతాంజలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, యంగ్ ప్రొఫెషనల్ కాకర్ల ప్రేమ్ దీప్ , కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన తాజా జీఎస్టీ 2.0 సంస్కరణలతో వ్యాపారాలు సులభతరం అవుతాయని పెట్టుబడులు ఆకర్షణీయంగా మారుతాయన్నారు. పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువతకు రోజువారి జీవితాన్ని మరింత సరళతరం చేస్తుందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపారాలు వృద్ధి చెందడానికి దోదపడుతుందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ గద్దె నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ సంస్కరణలను ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారని తెలిపారు . జీఎస్టీలో రెండు స్లాబులు మాత్రమే కొనసాగుతాయని ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయం, వైద్య, రంగాలకు ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలపడం శుభ పరిణామన్నారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త స్లాబులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు మరింత ఊరట కలుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జీఎస్టీ తగ్గింపుతో ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులపై రేట్లు తగ్గాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష, ఊర్మిళ నగర్ బీజేపీ మండల అధ్యక్షుడు పగడాల కృష్ణ, టీడీపీ పశ్చిమ వాణిజ్య విభాగ అధ్యక్షులు నెలకుర్తి వెంకటరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి పత్సవ మల్లికార్జున,43 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బొల్లేపల్లి కోటేశ్వరరావు , బీజేపీ నేతలు పైలా సురేష్,భెన్నా భక్తుల సోమేశ్వరరావు , కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు , విశ్వేశ్వరరావు , మొవ్వ విజయ, మేరీ,కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# మెమొంటోలు అందజేత !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలోని రావు వారి వీధిలో ఇటీవల నిర్వహించిన దేవీ నవరాత్రులలో సేవలు అందించిన పలువురు భవాని భక్తులకు గురువారం రాత్రి పూల్ బాగ్ శివ సేవా సమితి ఆధ్వర్యంలో శివ సన్నిధిలో 16వ వార్డు కౌన్సిలర్ బొత్స అప్పులు, గురుస్వామి, బొబ్బిలి శివ సన్నిధి గురుస్వామి కర్రోతు రాముల అప్పన్న చేతుల మీదుగా ఈ మెమొంటోలను శివ, అయ్యప్ప, భవాని మాత దీక్షాదారుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు,అయ్యప్ప స్వాములు తది తరులు పాల్గొన్నారు..

# బంగారు ఆభరణాలు చోరీ....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

గజపతినగరం మండలంలోని సాలిపేట గ్రామంలో రొంగలి శంకరరావు ఇంట్లో బీరువా తలుపులు పగలగొట్టి సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై గజపతినగరం ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు గురువారం వెల్లడించారు. ఈనెల 15వ తేదీన శంకరరావు దంపతులు పొలం పనులు వెళ్ళగా, మధ్యాహ్నం భార్య ఇంటికి తిరిగి వచ్చేసరికి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. బంగారు ఆభరణాలు దొంగ తనంపై పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు....

# శ్రీహరిపురం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



రాజం ఎల్లో సింగం

.విజయనగరం జిల్లా వంగర మండలం శ్రీహరిపురం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లను గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఉత్తరావల్లి రామకృష్ణ గురువారం పంపిణీ చేశారు. రాజాం లో గల రాజధాని రెస్టారెంట్ అధినేత పెనుమత్స .విజయలక్ష్మి విద్యార్థులకు భోజనం ప్లేట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు .విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరడానికి పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వితరణ చేసిన దాత ను రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ చాపల రామలక్ష్మి, సిఆర్ఎంటి, నాయకులు ఎం గణపతి, గణేష్, ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in